Mana Telangana

Dt 09/11/17



మెట్రోరైల్‌లో గవర్నర్ ఇ.ఎస్.ఎల్.నరసింహన్ బుధవారం ప్రయాణించారు. మెట్రోరైల్ నిర్మాణంలో పాలుపంచుకున్న హెచ్‌ఎంఆర్, ఎల్ అండ్ టీ మెట్రోరైల్ బృందాలను గవర్నర్ నరసింహన్ అభినందించారు. గవర్నర్ వెంట మెట్రోలో ప్రయాణించిన వారిలో రాష్ట్ర మున్సిపల్ శాఖమంత్రి కె.టి.రామారావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్.పి.సింగ్, మున్సిపల్ శాఖ కార్యదర్శి నవీన్‌మిట్టల్, మెట్రోరైల్ ఎం.డి.ఎన్‌విఎస్.రెడ్డిలు ఉన్నారు. మియాపూర్ నుంచి ఎస్.ఆర్.నగర్ ప్రయాణించారు. ఎస్.ఆర్.నగర్ నుంచి మియాపూర్ వరకు వెళ్లారు. మెట్రోరైల్‌లో, స్టేషన్లలో ప్రయాణికులకు కల్పించిన సౌకర్యాలు అడిగి తెలుసుకున్నారు. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించినట్లు ఎల్ అండ్ టి మెట్రోరైల్ ఎం.డి.శివానంద్ నింబార్గి తెలిపారు. మెట్రో కారిడార్ల పరిధిలో మౌలిక సౌకర్యాలు, వసతుల తదితర పనులు సాగుతున్నాయని ఎన్‌విఎస్‌రెడ్డి గవర్నర్‌కు వివరించారు.

—మనతెలంగాణ/హైదరాబాద్ సిటీబ్యూరో